Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 320 | హైదరాబాద్ | మంగళవారం 06 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

రేవంత్ బ్రదర్స్..
మహా ముదర్స్!



రేవంత్‌రెడ్డి బ్రదర్స్.. తెలంగాణలో ఇప్పుడు హాట్ టాపిక్. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు రేవంత్‌రెడ్డి రాజకీయంగా లైమ్ లైట్‌లో ఉండగా, ఆయన సోదరులు చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ అక్కడో ఇక్కడో కనిపించినా.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన సోదరుల ఆస్తులు కొండల్లా పెరిగాయి. కేవలం మూడేళ్ల కాలంలో వారు వేల కోట్ల ఆస్తులకు అధిపతులయ్యారు. పెద్ద పెద్ద కంపెనీలు ప్రారంభించారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డిలు సాధారణంగా తెర వెనుక ఉంటారు.

- మూడేళ్లలో కోట్ల ఆస్తులు
- అధికారం అడ్డంపెట్టుకుని దందాలు
- భూదందాలు.. బోగస్ కంపెనీలు
- కన్ను పడితే కబ్జాయే..
- రెస్టారెంట్‌ను వదలని వైనం
- తప్పేమిటంటూ సమర్థిస్తున్న సీఎం

(ప్రజాతీర్పు నిఘా ప్రతినిధి)

తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ వ్యవహారాలు చూసుకుం టుండగా, కొండల్ రెడ్డి వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. ఇది పైకి కనిపించే వ్యవహారం కాగా, రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో వీరిదే హవా కొనసాగుతోంది. అన్నీంటా తామై.. అంతా తామై వీరు దందాలు నడిపిస్తున్నారు. వేలకోట్లకు అధిపతులుగా మారడం వెనుక మర్మం ఏమిటో తెలియక సామాన్యులు తలలు పట్టుకుంటున్నారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకుని..

సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని పలు అక్రమాలకు పాల్పడుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్ రెడ్డి బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి వ్యవహారాలే దీనికి సాక్షంగా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం రేవంత్ బ్రదర్స్ కొత్తగా కంపెనీలు పెట్టడం, ఆ కంపెనీలే రాష్ట్ర పెట్టబడులు పెట్టే కంపెనీలుగా రావడం, ఆ కంపెనీలకే ఇక్కడ చేపట్టబోయే పనుల కాంట్రాక్టర్లు అప్పగించే ప్రయత్నాలు చేయడం చూస్తే ఇదే అనుమానం కలుగుతోంది. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో స్వచ్ఛ బయోతో రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆ కంపెనీ రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిది. ఆ కంపెనీ కూడా కేవలం అగ్రిమెంట్‌కు 15 రోజుల క్రితమే ఏర్పాటు చేశారు. అప్పుడే రూ.వెయ్యి కోట్లకు అగ్రిమెంట్ చేసుకున్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో అర్బన్ ఇన్ ఫ్రా అనే ఓ కొత్త కంపెనీని ఏర్పాటు చేశారు. అందులో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి పార్ట్‌నర్‌గా ఉన్నారు. అనుముల కృష్ణారెడ్డి కూడా సడెన్ గా చాలా కంపెనీల్లో పార్ట్‌నర్ అయారు. అర్బన్ ఇన్ ఫ్రా, ఆర్ నైన్ ప్రాపర్టీస్, ఆర్ నైన్ కన్ స్ట్రక్షన్స్ వీటన్నింటిలో అనుముల కృష్ణారెడ్డి పార్ట్ నర్ అయ్యాడు. అర్బన్ ఇన్ ఫ్రా కంపెనీ మే 30వ తేదీ నాడు ప్రారంభించారు. ఆర్ నైన్ ప్రాపర్టీస్ కంపెనీ ఏప్రిల్ 29 నాడు ప్రారంభించారు. ఆర్ 9 కన్ స్ట్రక్షన్స్ ఏప్రిల్ 5వ తేదీనాడు ప్రారంభమైంది. ఆర్ నైన్ ప్రాపర్టీస్ మార్చి 20 నాడు ప్రారంభమైంది. ఇలా ఇన్ని కంపెనీలు కేవలం కొద్దిరోజుల్లోనే ప్రారంభించడం, వీటన్నింటిలో రేవంత్ ఫ్యామిలీ భాగస్వామ్యం కావడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.

సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములు కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డి ఇప్పటికే అనేక కంపెనీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అంతేకాదు ఒకానొక సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఓ మాట అన్నారు. రుణమాఫీ విషయంలో "ఒక ఏడాది నోరు కట్టుకుంటే రూ.30వేల కోట్లను ఎడమ చేతితో ఇవ్వొచ్చని" అన్నారు. ఇలా ఓ వైపు టాక్స్‌ల పేరుతో దందాలు, మరోవైపు సీఎం ఇలా మాట్లాడడంతో వేలా కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అలా వచ్చిన బ్లాక్ మనీనే భూ దందాలు, ఇలా బోగస్ కంపెనీల పేరుతో వైట్ మనీగా మారుస్తున్నారని ప్రతిపక్షాలు సైతం ఆరోపిస్తున్నాయి.

కన్ను పడితే కబ్జా...

అనుముల బ్రదర్స్ కన్ను పడితే ఎంత పెద్ద వారున్నా.. ఆ ఆస్తి వారి సొంతం కావాల్సిం దే. భూములు.. విల్లాలు.. ఇలా ఒక్కటేమిటీ తాజాగా వారి కన్నుపడిన రెస్టారెంట్‌ను భయపెట్టి కబ్జా చేశారు. తాజాగా మాదాపూర్‌లోని లక్కీ రెస్టారెంట్‌పై అనుముల బ్రదర్స్‌లో ఒకరైన తిరుపతిరెడ్డి కన్నుపడింది. దానిని లాక్కునేందుకు ప్రయత్నించగా, యజమాని నిరాకరిం చడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులతో రైడ్ చేయించి హోటల్ సీజ్ చేయించారు. అనంతరం ఆ హోటల్ తనకు ఇవ్వాలని అడగగా, అందుకు యజమాని ఒప్పుకోకపోవడంతో జేసీబీలతో హోటల్ ముందు భాగాన్ని ధ్వంసం చేయించారు. ఏళ్లుగా నడుపుకుంటున్న హోటల్‌ను ఇలా దౌర్జన్యంగా లాక్కునే ప్రయత్నం చేయడఎ ంటని యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ బతుకులపై దెబ్బ కొట్టవద్దని వేడుకుంటున్నారు.

సీఎం సమర్థన..

సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి .. కొడంగల్‌లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అంతేకాకుండా ఆయన రాష్ట్రంలో షాడో సీఎంగా చెలామణి అవుతున్నారు. నియోజకవర్గంలతో కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఆయనే స్వయంగా పంపిణీ చేయటం, కలెక్టర్ ఉండగా ప్రొటోకాల్ పక్కనపెట్టి ఆయననే ముఖ్య అతిథిగా ట్రీట్ చేస్తూ.. విద్యార్థులతో స్వాగతాలు పలికించటం.. ఇలా రకరకాల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే, ఆయన ఏ హోదాలో ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నది కోటి డాలర్ల ప్రశ్న. అయితే, తన సోదరుడు తిరుపతి రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సమర్థిస్తున్నారు. తన సోదరుడు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పేంటని ఎదురు ప్రశ్నిస్తు న్నారు. తాను రాష్ట్ర పనుల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో.. నియోజ వర్గానికి సంబంధించిన పనులను తన సోదరుడు తిరుపతి రెడ్డి చూసుకుంటున్నాడని స్పష్టం చేశారు. తాను పాలన బాధ్యతల్లో మునిగిపోతుండటం వల్ల.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తిరుపతి రెడ్డి అందుబాటులో ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ప్రజా సేవ చేసేందుకు పదవి ఉండాల్సిన అవసరం లేదని.. ఎలాంటి హోదా లేకుండానే నియోజకవర్గ ప్రజల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం గమనార్హం.



ఫారమ్-6లో మార్పులకు
మా ఆమోదం లేదు

- ఈసీ కూడా ఎలాంటి అనుమతులు కోరలేదు
- ఫారం-6 అనుబంధ డిక్లరేషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టి కరణ
- కొత్త మార్పులు చేసిన అధికారి ఎవరు?
- సంబంధిత వివరాలు సమర్పించండి
- కేంద్ర ఎన్నికల సంఘాన్నిఆదేశించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 05 (ప్రజాతీర్పు)

సుప్రీంకోర్టు నుంచి అనుమతి సంపాదించాకే కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం-6లో చిన్న మార్పులు చేశామని కేంద్ర ఎన్నికల సంఘం గతవారం ప్రకటించిన వేళ సర్వోన్నత

-2వ పేజీలో



సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా
జస్టిస్ ఏకే సింగ్

- కొలీజియం సిఫార్సుకు కేంద్రం అనుమతి
- హైకోర్టు సీజేకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు
- తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ శామ్ కోషి

హైదరాబాద్/ న్యూఢిల్లీ, అక్టోబరు 05 (ప్రజాతీర్పు)

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) కింద రాష్ట్రపతి ఈ నియామకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. జస్టిస్ ఏకే సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, గుజరాత్, ఢిల్లీ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులుగా సేవలందిస్తున్న జస్టిస్ సునీత అగర్వాల్, జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయలకూ సుప్రీంకోర్టు జడ్జీలుగా పదోన్నతి కల్పించారు. కేంద్ర న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ జగన్నాథ్ శ్రీనివాసన్ పేరుతో ఈ నోటిఫికేషన్ జారీ అయింది. జస్టిస్ ఏకే సింగ్‌ను

-2వ పేజీలో



డిండికి నీళ్లపై అనిశ్చితి!

- ఏదుల నుంచా ? శ్రీశైలం నుంచా?
- ఏదుల నుంచే సరఫరాకి మంత్రి ఉత్తమ్ పట్టు
- శ్రీశైలం నుంచి తీసుకోవాలని సీఎంపై పాలమూరు నేతల ఒత్తిడి
- ఉత్తమ్‌తో సీఎం రేవంత్ సుదీర్ఘ సమీక్ష.. వివరాలు వెల్లడించని సీఎంఓ

హైదరాబాద్, అక్టోబరు 05 (ప్రజాతీర్పు)

డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుంచి నీళు తరలించాలనే అంశంపై రాష్ట్ర సర్కారులో తీవ్ర అనిశ్చితి నెలకొంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి సైతం నీటిని తరలించడానికి అనుమతిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖ జీఓ 10 జారీ చేసింది. ఏదుల రిజర్వాయర్‌లో 436 మీటర్ల నీటిమట్టం నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి పనులు చేపట్టాలని అప్పట్లో సూచించింది. అయితే దీనిపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అయింది. డిండికి ఏదుల నుంచి కాకుండా నేరుగా శ్రీశైలం జలాశయం నుంచి నీళ్లను తరలించాలని సీఎంపై నేతలు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్

-2వ పేజీలో

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి

- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



-5లో

రూ.5,420 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలు

- వసూలుకు అనుమతిస్తూ ఈఆర్‌సీ ఉత్తర్వులు
- వ్యవసాయంపై పడే భారాన్ని భరించనున్న ప్రభుత్వం
- నవంబరు కరెంటు బిల్లులో యూనిట్‌కు అదనంగా 30 పైసలు
- డిసెంబరు నుంచి 50 పైసలు వసూలు
- 2022-23, 2023-24లలో వాడిన యూనిట్ల లెక్క ప్రకారం ఛార్జీ

హైదరాబాద్, అక్టోబరు 05 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీల వసూలుకు డిస్కంలకు అనుమతిస్తూ తెలం గాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా వెచ్చించిన సొమ్ముకు... 2023-24కు సంబంధి ంచిన



రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని

-2వ పేజీలో

మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

- బీఆర్ఎస్ హయాంలో జరిగిన సంక్షేమాన్ని ప్రతి గడపకూ తీసుకెళ్లాలి
- పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలి.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: హరీశ్‌రావు
- సిద్దిపేట మైనార్టీ పట్టణ అధ్యక్షునిగ అతిక్ అహ్మద్..
- నియోజకవర్గ అధ్యక్షునిగ లాయిక్.. యూత్ అధ్యక్షుడిగా అజీజ్ నియామకం...



సిద్ధిపేట, అక్టోబరు 05 (ప్రజాతీర్పు)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ.. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని పట్టణ బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నూతన కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని భావించిన కేసీఆర్ మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యకు అవకాశం కల్పించారని గుర్తుచేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన సాగిందని, రాష్ట్రంలో గతంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

సిద్దిపేటలో ముస్లింల కోసం ఎన్నో కార్యక్రమాలు

సిద్దిపేటలో ముస్లిం మైనార్టీల కోసం పలు కార్యక్రమాలు చేపట్టామని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా 'ఆఖరి సఫర్' అంతిమయాత్ర వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, డెడ్‌బాడీలను భద్రపరిచేందుకు పలు మసీదుల్లో ఫ్రీజర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్సాన్‌పల్లిలో ముస్లింల కోసం మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, బోరు మోటార్, పెన్సిలింగ్, గేటు ఏర్పాటు చేసి అందించామని, ప్రస్తుతం ఆ భూమికి కోట్ల రూపాయల విలువ పెరిగిందన్నారు. సిద్దిపేటలోని మసీదులు, ఖబరస్తాన్ల నిర్మాణం, మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని తెలిపారు.నిరుపేద ముస్లిం మహిళలు ఉపాధి పొందేందుకు తన సొంత నిధులతో కుట్టుమిషన్లు అందించామని, ప్రతి ఏటా పది మంది నిరుపేదలను ఉమ్రా యాత్రకు పంపిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రంజాన్ సందర్భంగా నాలుగు వేల మంది నిరుపేద ముస్లింలకు రేషన్ కిట్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ అంశాల్లో కొన్నింటిని గతంలోనూ హరీశ్‌రావు బహిరంగంగా ప్రస్తావించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తర్వాత సిద్దిపేటలోనే తొలి హజ్‌హౌస్ నిర్మాణం జరిగిందని, మదీనా ఫంక్షన్‌హాల్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన సామగ్రిని సమకూర్చామని హరీశ్‌రావు తెలిపారు.

మైనార్టీ విభాగానికి కొత్త కమిటీలు

సిద్దిపేట పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా అతిక్ అహ్మద్, సిద్దిపేట నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ లాయక్, పట్టణ మైనార్టీ యూత్ అధ్యక్షుడిగా మహమ్మద్ అజీజ్‌ను హరీశ్‌రావు ప్రకటించారు. నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపిన హరీశ్‌రావు శాలువాలతో సత్కరించి అభినందించారు. నూతన కమిటీలు మైనార్టీల సమస్యలపై దృష్టి సారిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఇర్షద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, భారాసలకు ప్రత్యామ్నాయం భాజపా

- పార్టీ కార్యకర్తలంతా ప్రజలకు అండగా నిలవాలి
- రాష్ట్ర పదాధికారుల సమావేశంలో రామచందర్‌రావు



హైదరాబాద్: కాంగ్రెస్, భారాసల పాలనలో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. ఇక భాజపాయే ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్న క్రమంలో పార్టీ కార్యకర్తలంతా వారికి అందుబాటులో.. అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర సహ ఇన్‌ఛార్జి అభయ్‌పాటిల్, సంస్థాగత కార్యదర్శి మధుకర్, సంయుక్త కార్యదర్శి దశరథ్‌తోపాటు ప్రధాన కార్యదర్శులు గౌతంరావు, అశోక్, వీరేందర్‌గౌడ్ తదితరులతో కలిసి రామచందర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదు, రైతుభరోసా ఇవ్వడం లేదు, విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పింఛన్లు అందించడం లేదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. మరోవైపు కేసీఆర్ కుటుంబంలో అక్రమ ఆస్తుల పంపకాల కోసం పంచాయితీలు నడుస్తున్నాయి. కాంగ్రెస్, భారాసలు ఒకరి దోపిడీని మరొకరు నిందించుకుంటూ నాటకాలు ఆడుతున్నాయి. ఈ రెండు పార్టీల నుంచి రాష్ట్రాన్ని రక్షించే సత్తా ఒక్క భాజపాకే ఉందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను అత్యంత పకడ్బందీగా ఎదుర్కొనేందుకు బూత్‌స్థాయి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమవుతున్న తాగునీటి ఎద్దడిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి" అని రామచందర్‌రావు పేర్కొన్నారు.

7న సేవా జ్యోతియాత్ర

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఈ నెల 7న ప్రతి జిల్లా కేంద్రంలో 'సేవా జ్యోతియాత్ర', 'వికసిత్ భారత్ సంకల్ప సభ' నిర్వహిస్తున్నామని రామచందర్‌రావు తెలిపారు. ప్రతి శక్తి కేంద్రం పరిధిలోని మూడు నాలుగు బూత్‌ల నుంచి ఐదు వాహనాలతో జిల్లా కేంద్రాల వరకు భారీ ర్యాలీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ఏ ఒక్కచోటా రెండు మూడు వేల మందికి తగ్గకుండా భారీ సమావేశాలు ఉంటాయని, ఆ రోజు ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో దేశవ్యాప్తంగా జరిగే ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

ఫారమ్-6లో మార్పులకు మా ఆమోదం లేదు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం కీలక స్పష్టతనిచ్చింది. కొత్త ఓ టరుగా నమోదు చేసుకునేందుకు పౌరుడు నింపాల్సిన ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం-6కు సంబంధించిన అనుబంధ డిక్లరేషన్‌కు తాము గతంలో ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదు అని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టంచేసింది. తోటి ఎలక్షన్ కమిషనర్ల నుంచి ఎలాంటి ఉమ్మడి ఏకాభిప్రాయం సాధించకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు అమలుచేస్తున్నారంటూ దేశవ్యాప్తంగా విపక్ష పార్టీలు ఉద్యమాలు ఉధృతం చేసిన వేళ ఆ పార్టీలకు సరికొత్త విమర్శనాస్త్రంగా మారేలా ధర్మాసనం వ్యాఖ్యానాలు చేయడం విశేషం. ఎన్నికల సంఘంలోని కమిషనర్లందరికీ రాజ్యాంగం ద్వారా సమానంగా దఖలుపడిన నిర్ణయాధికారాన్ని ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ ఏకపక్షంగా లాగేసుకుని మోదీ ప్రభుత్వ అనుకూల నిర్ణయాలను వెలువరిస్తున్నా రని పలు హైకోర్టుల మాజీ న్యాయమూర్తులు సైతం అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్న వేళ సుప్రీంకో ర్టులో ఈ అంశం విచారణకు రావడం గమనార్హం. కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధూ, వివేక్ జోషీల నిర్ణయాలకు విలువ ఇవ్వకుండా జ్ఞానేశ్ ఒక్కరే నిబంధనల్లో, రూల్స్‌లో, సాఫ్ట్‌వేర్‌లో మార్పులుచేసి ఫారం-6ను చట్టవిరుద్ధంగా మార్చారంటూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలుచేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహన ధర్మాసనం విచారించింది. కోర్టు నుంచి అనుమతి పొందాకే కొత్త నిబంధనను దరఖాస్తులో చేర్చామని ఈసీ ఇటీవల చేసిన మీడియా ప్రకటనతో సుప్రీంకోర్టు సోమవారం పూర్తిగా విబేధించింది.

రికార్డులన్నింటినీ తెప్పించండి..

"ఫారమ్-6లో ఇటీవలికాలంలో జరిగిన ఏ రకమైన మార్పులు, చేర్పులతోనూ కోర్టుకు సంబంధమే లేదు. దరఖాస్తులో మార్పులకు మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ఈ విషయంలో స్పష్టతరావాల్సిందే. దరఖాస్తుకు సంబంధించి ఏఏ మార్పులు జరిగాయనేది మాకు తెలియదు. ముందుగా సంబంధిత రికార్డులను మాకు సమర్పించండి. అసలు ఈ మార్పులు చేసిందెవరో మేం తెల్సుకోవాలనుకుంటున్నాం. దరఖాస్తులో మార్పులు చేసిన అధికారి ఎవరు? అనుమతులు ఇచ్చిన అథారిటీ ఎవరనేది మాకు తెలియజేయండి. ఈ మేరకు సంబంధిత రికార్డులను తెప్పించండి.ఈ విషయంలో మీ స్పందనను నివేదించండి"అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ఆదేశించింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, చాంద్ ఖురేషి వాదించారు. "ఉమ్మడి నిర్ణయాధికారం అనే భావనకు తూట్లు పొడుస్తూ సీఈసీ జ్ఞానేశ్ ఒంటెత్తుపోకడను అనుసరించారు. ఈయన ఈసీ నిబంధననావళిని పూర్తిగా ఉల్లంఘించారు. ఈయనపై నేరాభియోగాలు మోపాల్సిందే. కర్తవ్య నిర్వహణలో ఈయన విఫలమయ్యారు"అని లాయర్లు వాదించారు. "జ్ఞానేశ్‌కు రాజ్యాంగబద్ధంగా ఎలాంటి రక్షణ లభించదు.అందుకే పోలీస్ విచారణ, సాక్ష్యాధారణసేకరణ, రోజువారీ కేసు విచారణ వంటివి ఈయనకూ వర్తిస్తాయి. సీఈసీ, ఇతర ఈసీల చట్టం,2023లోని 18వ సెక్షన్ ప్రకారం ఎలక్షన్ కమిషన్‌లో ఏదైనా నిర్ణయంలో ఏకాభిప్రాయం సాధ్యంకాని పక్షంలో మెజార్టీ నిర్ణయానికే పట్టం కట్టాలి"అని లాయర్లు గుర్తుచేశారు. 'ఎలక్టోరల్ రూల్స్'నిబంధనావళి ప్రకారం ఫారమ్-6 వంటి కీలక దరఖాస్తులో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలంటే చట్టప్రకారం ముందుకెళ్లాలి. కానీ ఎస్ఐఆర్ వంటి ప్రస్తుత సందర్భంలో ఎలాంటి చట్టబద్ధ నూతన నిర్ణయాలు వెలువడకుండానే ఏకపక్షంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులుచేసేసి ఆన్‌లైన్ ఫారమ్‌లో కొత్త కాలమ్ చేర్చారు. కొత్త ఓటరుగా మారాలనుకుంటున్న మీరు లేదా మీ తల్లిదండ్రులు/అంతకుముందు పూర్వీకుల పేర్లు గత ఎస్ఐఆర్ జాబితాలో ఉన్నాయా? అనే ప్రశ్నను చేర్చారు. ఇది చట్టవ్యతిరేకం.

చట్టప్రకారం లేకుంటే రద్దుచేస్తాం

సీఈసీ జ్ఞానేశ్ సారథ్యంలోని ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాలు ఏకాభిప్రాయంతో వెలువడినవా కాదా అనేది తేలేదాకా జ్ఞానేశ్‌ను సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. "సీఈసీపై నిర్ణయం తీసుకునేముందుగా ఎలక్షన్ కమిషన్ నుంచి వెలువడిన అన్ని పాత నిర్ణయాలను మేము పరిశీలించాల్సి ఉంది. చట్టప్రకారం వెలువడని ఏ నిర్ణయాన్ని అయినా మేం రద్దుచేస్తాం. సర్వోన్నత న్యాయస్థానం అసాధారణ అధికారం గురించి మీక్కూడా తెలుసు"అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. "వార్తపత్రికల కథనాలను ఆధారంగా చేసుకుని మేం జ్ఞానేశ్‌ను బాధ్యతల నుంచి తప్పించబోం. ఈ విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబోం"అని కోర్టు స్పష్టంచేసింది. జ్ఞానేశ్‌ను సీఈసీ పదవి నుంచి తొలగించాలంటూ మంగళవారం ఎలక్షన్ కమిషన్ ప్రధాన కార్యాలయం బయట విపక్షాల 'ఇండియా'కూటమి పార్టీలు నిరసన ర్యాలీ చేపట్టబోతున్న వేళ సుప్రీంకోర్టులో ప్రతికూల నిర్ణయం వెలువడటం గమనార్హం. ఈ వివాదం తేలేదాకా, కొత్త నిర్ణయాలు తీసుకోకుండా జ్ఞానేశ్‌ను బాధ్యతల నుంచి తప్పించండి. కమిషనర్లు సంధూ, జోషిల ఉమ్మడి ఏకాభిప్రాయాలే అమలయ్యేలా చూడండి. ఈలోపు ఖాళీ అయిన స్థానాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం భాగస్వామిగా ఉన్న కమిటీ సిఫార్సులతో భర్తీచేయండి"అని న్యాయవాది వికాస్ సింగ్ ఈ పిటిషన్ వేశారు. "కమిషన్‌లో నిర్ణయాలు ఏకాభిప్రాయంతో వెలువడాలి లేదా మెజార్టీ సాధించిన నిర్ణయాలే అమల్లోకి రావాలి. ఇలా కాకుండా తోటి కమిషనర్ల అభిప్రాయాలను సీఈసీ పక్కనపడేశారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ నుంచి స్పందన కోరుతున్నాం. వారం లోగా స్పందన తెలియజేయండి. ఆ తర్వాతే ఈ అంశాన్ని తేలుస్తాం"అని ధర్మాసనం ప్రకటించింది.

నేరం చేయాలంటేనే వణుకుపుట్టాలి

దిల్లీ: "నేరం చేస్తే తప్పించుకోలేమన్న భయం గూండాలు, సంఘవ్యతిరేక శక్తుల మెదళ్లలో నాటుకుపోయేలా చేయకపోతే మహిళలపై జరుగుతున్న ఘోరాలను నిలువరించలేం. తప్పుగా ప్రవర్తించాలన్న ఆలోచన వస్తేనే వారికి వణుకుపుట్టాలి. మహిళల భద్రతకు సంబంధించిన చర్యలు కాగితాలకే పరిమితం కాకూడదు. మేం సురక్షితంగా ఉన్నామని ప్రతి మహిళ, బాలిక భావించేలా కార్యాచరణ ఉండాలి. రాత్రి 11 గంటల సమయంలో కూడా దిల్లీ-దేశ రాజధాని ప్రాంతంలో మహిళలు రోడ్లపై, మెట్రోలో స్వేచ్ఛగా, భద్రంగా తిరిగే పరిస్థితులు కల్పించాలి' అని దిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశరాజధాని దిల్లీలో మహిళలకు రక్షణలేదన్న భావన వ్యక్తమవుతోందని, దానిని తక్షణమే సరిచేయాల్సి ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం పేర్కొంది. నేరాలు జరిగిన తర్వాత ఏం చేశామన్న దానికంటే వాటిని ముందే నివారించడం అత్యంత ముఖ్యమైన అంశమని తెలిపింది. ఇటీవల దిల్లీలో బాలికలపై జరిగిన సామూహిక అత్యాచారాలు, స్లీపర్ బస్సులో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పోలీసులు పనిచేయాలి. మిమ్మల్ని చూసి ప్రజలు భయపడకూడదు.మీదగ్గరకు వచ్చి అన్ని విషయాలు తెలిపేలా ఉండాలి' అని దిల్లీ పోలీసులకు సూచించింది. మహిళలపై నేరాల కట్టడికి కఠిన నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపింది.

రూ.5,420 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలు

(మొదటి పేజీ తరువాయి)

కోరుతూ 2025 నవంబరు 10న రెండు డిస్కంలు ఈఆర్‌సీలో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై బహిరంగ విచారణ నిర్వహించిన అనంతరం... ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం నుంచే తీసుకోవాలని ఈఆర్‌సీ తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేయాలని ఆదేశించింది. అయితే, రైతుడిస్కం ఏర్పాటవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం గత మార్చిలో ఈఆర్‌సీని కోరింది. దాంతో వీటిపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆపేసిన ఈఆర్‌సీ... సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం తాజాగా తుది ఆదేశాలు జారీ చేసింది.

దక్షిణ డిస్కంలో 29 నెలలు, ఉత్తర డిస్కంలో 26 నెలలపాటు...

ట్రూ-అప్ ఛార్జీల వసూలును వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్‌సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది పరిశీలించి, మొదటి నెల(నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున వసూలు చేయాలంది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఉత్తర తెలంగాణ డిస్కం పరిధిలో రాబోయే 26 నెలలపాటు వసూలు చేయాలంది. సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనంగా వసూలు కాబట్టి వినియోగదారులపై కొంత ఆర్థికభారం తప్పదు. ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీ విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ తెలిపింది.

బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే...

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలి. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది, నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా పేర్కొనాలి. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని కమిషన్ స్పష్టంచేసింది.

ట్రూ-అప్ అంటే ఏమిటంటే...

ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి, వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ(రాబడి) వస్తుందనే అంచనాలను ఈఆర్‌సీ ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి ఉత్తర్వులిస్తుంది. కరెంటు కొనుగోలుకు వాటికి మించి వ్యయమైనా, రెవెన్యూ రాబడి అంచనాలకంటే తక్కువ వచ్చినా... సంబంధిత లోటును పూడ్చుకునే ప్రక్రియలో భాగంగా వసూలు చేసుకునే ఛార్జీలనే 'ట్రూ-అప్' అని పిలుస్తారు. ఇలా... 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా వెచ్చించిన సొమ్మును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ ఛార్జీల పేరుతో వసూలు చేయనున్నారు.

2022-23 విద్యుత్ కొనుగోలు అదనపు వ్యయం: రూ.5,186.29 కోట్లు
2023-24 రెవెన్యూలోటు: రూ.2,448.93 కోట్లు

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఏకే సింగ్

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గత వారం కొలీజియం సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు చీఫ్ జస్టిస్ పదోన్నతి నేపథ్యంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ శామ్ కోషిని నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, జస్టిస్ ఏకే సింగ్ ఇప్పటికే ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణ హైకోర్టు విభజన తర్వాత ఏడుగురు ప్రధాన న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టగా, అందులో జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అపరేశ్‌సింగ్ కుమార్ మాత్రమే నేరుగా సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందడం గమనార్హం. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి మొత్తం మంజూరైన జడ్జీ పోస్టుల సంఖ్య 38 కాగా, తాజా నియామకాలతో ఈ సంఖ్య 37కి చేరింది.

న్యాయకోవిదుల కుటుంబంలో...

న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ వర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్ఎల్‌బీ పట్టాలు పొందారు. 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకుని అదే ఏడాది నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన 2014, జనవరి 16న శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళ్లారు. 2025, జూలై 19న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చారు.

డిండికి నీళ్లపై అనిశ్చితి!

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీర్ ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు పంపగా ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించినట్లు చర్చ జరుగుతోంది. కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఈ అంశంపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కాగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించలేదు.

ఆది నుంచి వివాదం..

ఏదుల రిజర్వాయర్‌లో కనీసం 437.375 మీటర్ల నీటి మట్టం ఉంటేనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా వీరాంజనేయ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించాలని ఆ తర్వాత నిర్ణయించారు. ఏదుల జలాశయ గరిష్ట నీటినిల్వ మట్టం (ఎఫ్ఆర్ఎల్) 445 మీటర్లు కాగా, గరిష్ట నిల్వ సామర్థ్యం 6.59 టీఎంసీలు. జలాశయంలో 440 మీటర్ల మట్టంతో 4.16 టీఎంసీలు, 437 మీటర్ల మట్టంతో 3.04 టీఎంసీలు, 436 మీటర్ల మట్టంతో 2.72 టీఎంసీల నిల్వలు ఉంటాయి. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించడానికి నిర్మిస్తున్న కాల్వ అడుగు (బెడ్ లెవల్) 21.643 కి.మీ.ల వద్ద 421.45 మీటర్ల మట్టాన్ని కలిగి ఉండగా, తొలి ప్రతిపాదనల ప్రకారం ఏదులలో 436.41 మీటర్ల మట్టం నుంచి నీటిని తరలించాల్సి ఉంది. డిండి ఎత్తిపోతలకు నీటిని తరలించడానికి ఏదుల రిజర్వాయర్‌లో ఉండాల్సిన నీటిమట్టం, డిండి ప్రాజెక్టు కాల్వ లోతు మధ్య 4.9 మీటర్ల వ్యత్యాసం ఉంది. ఈ నేపథ్యంలో డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించడానికి ఏదుల రిజర్వాయర్‌లో ఉండాల్సిన కనీస నిల్వ మట్టాన్ని 440 మీటర్లకు పెంచాలని గతంలో ఈఎన్సీ (జనరల్) నేతృత్వంలోని ఓ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఏదుల రిజర్వాయర్‌ను 440 మీటర్లకు నింపడానికి కేవలం 2 రోజులే పడుతుందని, దీని వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేసింది. ఏదులలో 440 మీటర్ల స్థాయిలో నిల్వలున్నప్పుడే డిండి, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని సూచించింది. అప్పట్లో దీనిని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. గతంలో అనుమతించిన విధంగా 436 మీటర్ల నీటి మట్టం నుంచే నీళ్లను తరలించడానికి కట్టుబడాలని అప్పట్లో డిమాండ్ చేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ నేతల వ్యతిరేకత నేపథ్యంలో..

శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున మొత్తం 90 టీఎంసీలను తరలించడానికి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మిస్తుండగా, రోజుకు 0.5 టీఎంసీల చొప్పున మొత్తం 30 టీఎంసీలను తరలించుకోవడానికి డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా ప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు డిండి ప్రాజెక్టు సోర్స్‌ను శ్రీశైలంకు మార్చే అంశాన్ని నీటిపారుదల శాఖ పరిశీలించగా ఆ శాఖ అధికారులను మంత్రి ఉత్తమ్ తీవ్రంగా మందలించినట్లు తెలిసింది. దీనితో ఈ అంశంపై చర్చించడానికి సీఎం రేవంత్ .. మంత్రి ఉత్తమ్ తో సమావేశమైనట్లు తెలిసింది.



మేడిపల్లిలో క్యారెట్ లేన్ టాటా గోల్డ్ షాప్లో దొంగల హల్చల్

- అర్ధరాత్రి షెటర్ తొలగించి చోరీకి పాల్పడిన దొంగలు.
- సుమారు రూ.2 కోట్ల విలువైన గోల్డ్, వజ్రాలు అపహరణకు గురైనట్లు సమాచారం.

మేడిపల్లి, అక్టోబర్ 5 (ప్రజాతీర్పు)

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి భారీ దొంగతనం సంచలనం సృష్టించింది. కేసరానగర్ బస్‌స్టాప్ సమీపంలో ఉన్న క్యారెట్ లేన్ టాటా గోల్డ్ షాప్లో దొంగలు హల్‌చల్ చేసి సుమారు రూ. 2 కోట్ల విలువైన బంగారం, వజ్రాలను అపహరించినట్లు సమాచారం.పోలీసుల వివరాల ప్రకారం, అర్ధరాత్రి సమయంలో దుండగులు షాప్ షెటర్‌ను తొలగించి లోపలికి ప్రవేశించారు. అనంతరం షాప్‌లో ఉన్న బంగారం, వజ్రాలను లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు. ఉదయం షాప్ వద్ద గమనించిన బిల్డింగ్ వాచ్‌మన్ అనుమానాస్పద పరిస్థితులను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మేడిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరిస్తున్నారు. షాప్‌లో అమర్చిన సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు సవివరంగా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో దాదాపు ఏడుగురు దొంగలు పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం లభించింది. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అపహరణకు గురైన బంగారం, వజ్రాల ఖచ్చితమైన విలువపై పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ దుర్గా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత ఆలయ నిర్మాణం

(జక్కుల శ్రీకాంత్, ప్రజాతీర్పు కరీంనగర్) అక్టోబర్ 05



స్థానిక మెహర్‌నగర్ రోడ్ నంబర్--1లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఆలయానికి ప్రత్యేక సెట్టింగ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. భారీగా వెదురు కర్రలతో నిర్మిస్తున్న ఈ సెట్టింగ్‌కు కలకత్తా వర్కర్స్ తుది మెరుగులు దిద్దుతున్నారు. కరీంనగర్ 24వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిం చేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సెట్టింగ్ నిర్మాణం పూర్తయిన అనంతరం దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. శ్రీ దుర్గా సమితి కమిటీ సభ్యులు కొమ్మర శ్రీనివాసరెడ్డి ,అట్ల జగన్మోహన్ రెడ్డి, అన్నాడి శ్రీపాల్ రెడ్డి ,పడతపల్లి పవన్ కళ్యాణ్, పల్లెల్ల శ్రవణ్ కుమార్ ,నిఖిల్ రాజా, ప్రేమ్ చందర్ రెడ్డి ,రాహుల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి ఇతర సభ్యు లు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

బ్రేకింగ్ న్యూస్

రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో ఆఫీసులో ఏసీబీ రైడ్స్.. లక్ష రూపాయలు తీసుకుంటుండగా ACB పట్టుబడ్డ డిఎంహెచ్వో స్వర్ణకుమారి...



కరీంనగర్ రెడ్‌క్రాస్ ఎన్నికల ఫలితాలు వెల్లడి



- 15 కార్యవర్గ పదవులకు ముగిసిన ఎన్నికలు..
- అత్యధికంగా 2,004 ఓట్లు సాధించిన మొగులోజు రాకేష్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 05

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 15 కార్యవర్గ పదవులకు పోలింగ్ జరగగా, అనంతరం చేపట్టిన ఓట్ల లెక్కింపులో ఫలితాలను ఎన్నికల అధికారి వెల్లడించారు. లెక్కింపు ప్రక్రియలో మొగులోజు రాకేష్ అత్యధికంగా 2,004 ఓట్లు సాధించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. కాగా ముప్పిడి మదన్ బాబుకు 964 ఓట్లు నమోదైనట్లు వెల్లడించారు. అభ్యర్థుల వారీగా నమోదైన ఓట్ల ఆధారంగా ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఎన్నికల్లో వివిధ ప్రాంతాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. ఇదిలా ఉండగా, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు సంబంధించిన నూతన కార్యవర్గాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో ఎన్నుకోనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతన కార్యవర్గం ఎంపిక అనంతరం సంస్థ భవిష్యత్ కార్యక్రమాలపై దృష్టి సారించనుంది. ప్రజలకు సేవలందించే రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖలో నూతన కార్యవర్గం ఏర్పాటుతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ.

(పాష సయ్యద్, వేములవాడ, ప్రజాతీర్పు) అక్టోబర్ 05




వేములవాడ జర్నలిస్టుల కాలనీకి అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం తరఫున కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ నాంపల్లి పరిధిలోని జర్నలిస్టు కాలనీని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టు కాలనీలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు తదితర, డ్రైనేజీ వ్యవస్థ తదితర సదుపాయాలను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల కాలనీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు రెండు బోర్లు వేసి, మోటార్లు బిగించినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాల విషయంలోనూ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నారని, అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేసి వైర్లు, వీధి దీపాలు బిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గతంలో విద్యుత్ స్తంభాల కోసం భారీ మొత్తంలో డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్న సరళీకృత నిర్ణయాలతో ఇందిరమ్మ ఇళ్లకు సైతం విద్యుత్ సదుపాయం సులభతరమైందని ఆది శ్రీనివాస్ అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉచితంగా అందించే విధానం అమల్లోకి వచ్చిందన్నారు. రైతులకు కూడా నిర్దిష్ట చార్జీలతో కిలోమీటర్ పరిధిలో విద్యుత్ స్తంభాలను ఉచితంగా ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు బోర్ల వద్ద త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్లు, స్ట్రీట్ లైట్లకు అవసరమైన విద్యుత్, గ్రీనరీ తదితర సదుపాయాలను త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు. అర్హులైన మిగతా జర్నలిస్టులకు సైతం వీలైనంత త్వరలో ఇండ్ల స్థలాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు వనమహోత్సవం నిర్వహించాలని ఆది శ్రీనివాస్ కానీ అధికారులకు సూచించారు. వేణుగోపాలస్వామి ఆలయానికి సమీపంలో, గుట్ట ప్రాంతం పక్కనే ఉన్న ఈ కాలనీ ప్రకృతి రమణీయ వాతావరణంలో ఉందని, ఇక్కడ పచ్చదనాన్ని పెంచితే నివాసానికి మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి దేవేందర్ ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను, ప్రజాప్రతినిధులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ కుమార్, పట్టణ సీఐ వీరప్రసాద్, ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శ్రీనివాస్, డి ఈ వెంకటరమణ, డి ఈ అనిల్, ఏ ఈ అరవింద్, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఎన్.టి బాబు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మనపల్లి జనార్దన్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సొసైటీ గౌరవ సలహాదారు రాపల్లి శ్రీనివాస్, కోశాధికారి దూలం రఘు, జాయింట్ సెక్రటరీ అమరగొండ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నూగూరి మహేష్, టీయుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకుడు రేగుల దేవేందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల మల్లేశం, సీనియర్ జర్నలిస్టులు హబీబ్ పాష, , కొల్లూరి శ్రీనివాస్, జుట్టు మల్లేశం, మహ్మద్ రఫీ, పాశం భాస్కర్, మోకాళ్ళ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి, నరసింహ రావు,జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.




1962కు ఫోన్ చేసినా.. మూగజీవాలకు మృత్యుశాసనమేనా?


- అత్యవసర పశువైద్య సేవలపై రైతుల ఆగ్రహం.

నెక్కొండ అక్టోబర్ 05 (ప్రజాతీర్పు)

నెక్కొండ :నెక్కొండ మండలం ఉప్పు తండాలో ఒక రైతు ఆవేదన పశువులకు ప్రాణాపాయం ఏర్పడితే వెంటనే వైద్యం అందించాల్సిన 1962 పశువైద్య సేవలు రైతులకు ఎందుకు అందుబాటులోకి రావడం లేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పశువులకు అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు 1962కు ఫోన్ చేస్తే “వస్తాం” అని చెప్పి, ఆ తర్వాత సమీపంలోని పశువైద్యుడిని సంప్రదించాలంటూ చేతులెత్తేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. పశువు ప్రాణం పోతున్న సమయంలో “డాక్టర్ వస్తారా.. రారా?” అని ఎదురుచూస్తూ ఉండాలా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే అత్యవసర పశు వైద్య సేవల కోసం 1962 నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పుడు, ఆ నంబర్‌కు కాల్ చేసిన రైతుకు సకాలంలో వైద్యం అందకపోతే ఆ వ్యవస్థ వల్ల ప్రయోజనం ఏమిటని నిలదీస్తున్నారు. సమయానికి వైద్యం అందితే బతికే మూగజీవాలు.. వైద్యం కోసం ఎదురుచూస్తూనే ప్రాణాలు కోల్పోతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. పశువులు రైతుల కుటుంబాలకు ఆస్తి మాత్రమే కాదు.. వారి జీవనాధారం. ఒక్క పశువు మృతి చెందినా రైతు కుటుంబానికి వేలాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. 1962 సేవల పేరుతో ప్రచారం చేయడం కాకుండా, 24 గంటలూ అందుబాటులో ఉండేలా సిబ్బంది, వాహనాలు, వైద్యులు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. “1962కు ఫోన్ చేస్తే స్పందన లేకపోతే.. రైతు ఎవరిని ఆశ్రయించాలి? మూగజీవం చనిపోయిన తర్వాత వచ్చే వైద్యం ఎవరికీ ఉపయోగం?” అని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 సేవల పనితీరుపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, అత్యవసర కాల్స్‌కు సకాలంలో వైద్యం అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రోడ్ల ఆక్రమణలతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు







- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ, ట్రాఫిక్ పోలీసులు...

(జక్కుల శ్రీకాంత్, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 05

నగరంలోని పలు ప్రధాన రహదారులపై చిరు వ్యాపారులు, పండ్ల దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లను రోడ్లపై ఏర్పాటు చేయడంతో రహదారులు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాల కారణంగా వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోంది, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో వ్యాపారాలు పెరగడంతో రోడ్లపై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలువురు వాపోతున్నారు, పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్ అందుబాటులో లేక రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్ల ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తరచూ చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఒకవైపు నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, మరోవైపు రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగుతుండటంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రోడ్ల ఆక్రమణలను తొలగించి, ఫుట్‌పాత్‌లను పాదచారులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5.



సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు--2027 పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు--2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి, కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు, ఘాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురి పుష్కర ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, మొత్తం రూ.226.41 కోట్ల మేర వివిధ శాఖల పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎండోమెంట్స్, ఇరిగేషన్, పీఆర్ఈడీ, ప్రజారోగ్యం, నీటి సరఫరా--పారిశుధ్యం, టూరిజం, ఆర్అండ్బీ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పనులు వివరాలు సంబంధిత అధికారులు వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో బోర్నపెల్లి, కమ్మునూరు, చిత్రవేణి గూడెం మరియు గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే ప్రజలకు, భక్తులకు కావలసిన వసతులు, పుష్కఘాట్లు, రోడ్లు, విధ్యుత్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని పుష్కర ఘాట్లు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, పోలీస్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ధర్మపురి, వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, బీర్పూర్, రాయికల్ మండలాల్లోని పుష్కర ఘాట్లకు సంబంధించి ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో ఘాట్ల అభివృద్ధికి ఇరిగేషన్ శాఖ ద్వారా పనులు చేపడుతున్నామని, ధర్మపురి వద్ద 470 మీటర్ల మేర కొత్త ఘాట్లు, కోటిలింగాల వద్ద 210 మీటర్ల మేర కొత్త ఘాట్లకు సంబంధించిన పనులు మంజూరయ్యాయని తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, కోటిలింగాల ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులకు ఎండోమెంట్స్ శాఖ ద్వారా చెరో రూ.10 కోట్ల చొప్పున నిధులు మంజూరై పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ధర్మపురి మున్సిపాలిటీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్ల మేర పనులు చేపడుతున్నామని, అదేవిధంగా నీటి సరఫరా, పారిశుధ్య సౌకర్యాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. పుష్కరాల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల భద్రతకు అవసరమైన పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు తదితర అంశాలకు కూడా ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కర అనుభవం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిలోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు

కోర్టు చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 05

కరీంనగర్ నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిని ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లిసాయి వినీత్, సన్నీ తేజలిలను ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న విద్యార్థికి తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తికి కూడా గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులకు సహాయం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు--ద్విచక్ర వాహనం ఢీకొన్న పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా డిపిఆర్ఓ లు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5

ఉమ్మడి జిల్లా సమావేశానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని ఉమ్మడి జిల్లాల జిల్లా పౌరసంబంధాల అధికారులతో మర్యాద పూర్వకంగా కలిసిన మంచిర్యాల జిల్లా డిపిఆర్ఓ కృష్ణమూర్తి మరియు ఇతర జిల్లాల డి పి ఆర్ ఓ లు.



అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

- సేవలకు గుర్తింపుగా సత్కారం..
- బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 5

భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ఘనంగా సన్మానించారు. మండలంలోని బోయపల్లి, బోయపల్లి బోర్డు అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు కీలకమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి సత్కరించడం ద్వారా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. బోయపల్లి అంగన్వాడీ కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, బోయపల్లి బోర్డు అంగన్వాడీ కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకుడు పులగం తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, సీనియర్ నాయకుడు చొక్కాల నాగభూషణ్, సోషల్ మీడియా కన్వీనర్ కామేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కాకా వెంకటస్వామికి ఘన నివాళి

- ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శం
- తాండూర్లో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 5

స్వర్గీయ శ్రీ గడ్డం కాకా వెంకటస్వామి జయంతి వేడుకలను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్లు శంకర్ గౌడ్, మోమీన్ అలీ, ప్రధాన కార్యదర్శులు నవీన్ పటేల్, కటికల మల్లేష్, సంతోష్, కార్యదర్శులు గాజుల రమేష్, జైన సాంబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామిని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మహేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగోర్ల అంజి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట శ్రీను, సీనియర్ నాయకులు పున్నం గౌడ్, వెంక గౌడ్, షేక్ అహ్మద్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, సిద్ధం గోపాల్, బోరెం శివ, మాసడి సత్తయ్య, చీమల శంకర్, ఆనంద్, బుద్దా తిరుపతి, దుర్గం వెంకటేష్, పీక రవి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5

నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల సుపరిపాలన, అంకిత భావం సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు మరియు ఆయాలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమ జిల్లా కన్వీనర్ పట్టి వెంకట కృష్ణ హాజరై అంగన్వాడీ, టీచర్లకు ఆయాలకు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రజా సేవకు ప్రతీకగా జరుగుతున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా...సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు దేశవ్యాప్తంగా 'అంగన్వాడీ ఉత్సవాలు' ఘనంగా నిర్వహించబడుతున్నాయి. సమాజంలో పసిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్యాన్ని కాపాడడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒక దేశ భవిష్యత్తు ఆ దేశ బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. ఆ బాలలకు సరైన పోషకాహారం, ప్రాథమిక విద్యను అందించి వారిని భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కార్యకర్తలు (టీచర్లు), ఆయాలు అంకితభావంతో పనిచేస్తున్నారు. ?ఇంటి వద్ద తల్లిదండ్రులు ఎలా చూసుకుంటారో, అంగన్వాడి కేంద్రానికి వచ్చిన ప్రతి చిన్నారినీ అంతకంటే ఎక్కువగా ప్రేమతో ఆప్యాయతతో చూసుకునే 'అంగన్వాడీ దీదీల' సేవలు వెలకట్టలేనివి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్,జీదుల రాములు, యువ మోర్చా అధ్యక్షుడు తోటపల్లి ఓం సాయి,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఇప్ప స్వామి,కార్యకర్తలు మరియు నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

రవాణా సమయంలో అన్ని పత్రాలు కలిగి ఉండాలి

- మైనర్లు ఇసుక ట్రాక్టర్ నడిపితే కేసులు నమోదు చేస్తాం: ఎస్సై ఎన్ రమేష్.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 5



ఇసుక రవాణా సమయంలో ఇసుక ట్రాక్టర్ కు సంబంధించిన అన్ని రకాల కాగితాలు మరియు మండల రెవెన్యూ కార్యాలయం నుండి ఇసుక రవాణాకు సంబంధించి పొందిన ఇసుక అనుమతి పత్రాలు ట్రాక్టర్ వెంబడి ఉండాలని స్థానిక ఎస్సై ఎన్ రమేష్ ట్రాక్టర్ యజమానులకు సూచించారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర మానేరు వాగు నుండి మండలంలోని ఇందిరమ్మ, ప్రైవేటు ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణాకు మండల తహసిల్దార్ ఆడెపు దివ్య జ్యోతి అధికారికంగా అనుమతులు ఇచ్చారు. దీంతో సుమారు 80 ట్రాక్టర్లు ద్వారా ఇసుక రవాణా జరిగింది. దీంతో ఎల్లారెడ్డిపేట నుండి వివిధ గ్రామాలకు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను ఆపి ఎస్సై ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఎన్ రమేష్ మాట్లాడుతూ ఇసుక రవాణా సమయంలో అమితమైన వేగంతో వెళ్లకూడదని, ట్రాక్టర్ నడిపే సమయంలో డ్రైవర్లు ఫోన్లు మాట్లాడకూడదని డ్రైవర్లకు సూచించారు. ఇసుక ట్రాక్టర్లను యజమానులు వాటినీ నడపడానికి మైనర్ డ్రైవర్లకు ఇవ్వకూడదని సూచించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి ఇచ్చిన సమయ అనుకూలంగా ఇసుక రవాణా చేయాలని సమయం దాటిన తర్వాత ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేయడమే కాకుండా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

మహిళా జర్నలిస్టులకు వేధింపులు హేయం

తాజాగా ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జర్నలిస్టులను ముఖ్యంగా మహిళా జర్నలిస్టులను వేధించడాన్ని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) సోమవారం ఒక ప్రకటనలో ఖండించింది. ఒక ఏసీపీ తనను వేధించారని ఒక మహిళా జర్నలిస్ట్ పార్లమెంట్ వీధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కొన్ని గంటలపాటు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీసులు నిరాకరించడంపై ఐజేయూ అధ్యక్షులు బల్వీందర్ సింగ్, సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చట్టాల ప్రకారం పాలన సాగే ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదన్నారు. పలువురు పాత్రికేయులు, స్వతంత్ర డిజిటల్ ప్లాట్ఫామ్ జర్నలిస్టులు తమ గుర్తింపు కార్డులను చూపినా వేధింపులకు గురయ్యారని ఐజేయూ తెలిపింది.



గిరిజన తండాల పై అబ్కారీ శాఖ దాడులు

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఏసీ అధికారిని పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ యాక్షన్ ప్లాన్ ప్రకారం సోమవారం సిరిసిల్ల ఏసి ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బందితో కలిసి ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి తండా, అజ్మీర తండా, హానుమ తండా, గోవిందరావుపేట తండా, బావుసాయిపేట తండా ప్రాంతాలలో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిమ్మ పెల్లి తండా గోవిందరావుపేట తండా ప్రాంతాల్లో మొత్తం మూడు ఐడి కేసులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ కేసులకు సంబంధించిన నిమ్మపల్లి తండా కు చెందిన ఎస్లావత్ రవి,ఎస్లావత్ దేవవ్వ, గోవిందరావుపేట తండా కు చెందిన గుగులోత్ సరోజ లను అరెస్ట్ చేసి ఏడు లీటర్ల ఐడి లిక్కర్ ను సంఘటన స్థలంలోనే స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా 300 లీటర్ల ఎఫ్.జి వాష్ ను సంఘటన స్థలంలోనే ధ్వంసం చేయడం జరిగిందనీ సిఐ విజయేందర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్త్సెఓ విజయేందర్ రెండ్ల, ఎన్ఫోర్స్మెంట్ టీం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బాల్ రెడ్డి, కానిస్టేబుల్ రవీందర్, సిద్ధిరాములు, కర్ణాకర్, డిటిఎఫ్ కానిస్టేబుల్ మనోహర్, శ్రీవాణి పాల్గొన్నారు.



అంగన్ మిలాన్ సేవలో సన్మానం

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 05 (ప్రజాతీర్పు)

అంగన్ మిలాన్ సేవా కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్, రాజన్నపేట గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించారు. సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి దాసరి పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సేవలు అందించడంలో అంగన్వాడీ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని, అదే విధంగా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఆశా వర్కర్ల సేవలు ఎంతో ముఖ్యమని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా కార్యకర్తలను గుర్తించి సన్మానించడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సింగరేణి కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఊడుగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఐటీడీఏ నిధులతో రూ.15 లక్షల విలువైన వైద్య పరికరాలు వితరణ

- భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు
- ఐటీడీఏ పిఓ బి రాహుల్

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూక్యా సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 05

భద్రాచలం :నాలుగు రాష్ట్రాల పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐటీడీఏ నిధులతో రూ.15 లక్షల విలువైన వైద్య పరికరాలను అందించడం జరిగిందని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు.సోమవారశీ నాడు భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్ రెడ్డికి ఆస్పత్రికి ముఖ్యమైన పరికరాలైన కంటి పరీక్షా పరికరం, బ్లడ్ టెస్టింగ్ మిషన్, ఈసీజీ మిషన్, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, ట్రేలు, ఆక్సిజన్ సిలిండర్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు.ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అందించిన వైద్య పరికరాల ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో సైదులు, ఐసీయూ ఇన్చార్జ్ డాక్టర్ జగదీష్, డాక్టర్ మల్లేష్ మరియు హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత





- ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి
- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5

ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ లతో కలిసి హాజరై

ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్,

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఖానాపూర్, ముధోల్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత అంశాలు, గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత మేరకు సేవలను సులభతరం చేయాలని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న భూ పరిపాలన, భూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత దరఖాస్తుల స్వీకరణ--పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు, భూ రికార్డుల నవీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయి పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, రికార్డులలో మార్పులు, హక్కుల నమోదు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక, గృహాల మంజూరు, నిర్మాణ ప్రారంభం, వివిధ దశలలో ఉన్న ఇండ్ల సంఖ్య, నిర్మాణాలు పూర్తి కాని కారణాలు, పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని గ్రామ, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం, శాఖల మధ్య సమన్వయం అందించాలని సూచించారు. నిర్మాణాలు వివిధ దశలలో నిలిచిపోయిన చోట సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలతో పాటు అవసరమైన చోట అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా ప్రతి శాఖకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, పెండింగ్‌లో ఉన్న పనులు, దరఖాస్తులు, నిర్మాణాలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా అమలవుతున్నందున, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు. అంతకుముందు నిర్మల్ జిల్లాలోని బాసర ప్రాంతంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి రహదారుల అభివృద్ధి పనులు, లోకేశ్వరం మండల కేంద్రం, దస్తురాబాద్ మండలం గొడిసెరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామప్పకు సింగరేణి మైనింగ్ తో ముప్పు అవాస్తవం

- సమగ్ర శాస్త్రీయ అధ్యయనం తర్వాతే మైనింగ్‌పై ముందుకు
- సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 05

సింగరేణి భవన్, :ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి సింగరేణి మైనింగ్ తో ముప్పు పొంచి ఉందని వస్తున్న వార్తలు కేవలం అపోహలు, అవాస్తవాలు మాత్రమే అని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటన లో స్పష్టం చేసింది.సింగరేణి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ లో చేపట్టాలని తలపెట్టిన వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత పురావస్తు శాఖ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. బాధ్యతాయుతమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి తెలంగాణకు చెందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోదని, వారసత్వ సంపద పరి రక్ష ణ కు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. పర్యావరణహితమైన చట్టబద్ధమైన మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే సింగరేణి అధిక ప్రాధాన్యాలు అని పునరుద్ఘాటించింది.



న్యాయవాదులపై దాడులు శోచనీయం

- కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 05)

న్యాయవాదుల సంరక్షణ చట్టం వచ్చిన తరువాత కూడా దాడులు జరగడం శోచనీయమని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ విచారం వ్యక్తం చేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో బోదాసు రమేష్ అనే న్యాయవాదిపై జరిగిన దాడి సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టులో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాటం చేసే క్రమంలో న్యాయవాదుల పైనే దాడులు జరిగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందనే విషయాన్ని సమాజం గమనించాలని అన్నారు. ఇలాంటి దాడుల సంస్కృతి ఇలాగే కొనసాగితే విజ్ఞాన వంతులు న్యాయవ వృత్తికి రాలేరని ఆవేదన వ్యక్తం చేసారు. దాడులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకొని రమేష్ పై నమోదైన కౌంటర్ కేసును ఎత్తివేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నిరసనలో పాల్గొన్న పలువురు సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్ ,క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్,ఈసి సభ్యులు చెల్లోజు భూమాచారి,ఏ రాములు, చౌడమల్ల వీరస్వామి,బి శంకర్ మహేందర్,బి శ్రీకాంత్ శ్రీనివాస్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో ఘనంగా 'స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో' బ్రాంచ్-7 ప్రారంభం.



- వజ్రేష్ యాదవ్, బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం -- యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి అని పిలుపు.

మేడిపల్లి, అక్టోబర్ 5 (ప్రజాతీర్పు)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో బ్రాంచ్-7 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఫిట్‌నెస్ స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, నేటి యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత కోసం ఫిట్‌నెస్ సెంటర్ల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. స్థానికంగా ఇలాంటి ఆధునిక ఫిట్‌నెస్ స్టూడియోలు ఏర్పడటం యువతకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ప్రీతి రెడ్డి, బుల్లితెర యాంకర్ శ్యామల, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్, తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తవిటి ప్రశాంత్, పార్టీ స్పోక్స్‌పర్సన్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులు మాట్లాడుతూ, ఆధునిక యంత్రాలు, అనుభవజ్ఞులైన ట్రైనర్లతో ప్రజలకు ఉత్తమ ఫిట్‌నెస్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు..
  వైస్ చైర్మన్‌గా రాధాకృష్ణారెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 05



కరీంనగర్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీకి నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ అధికారి సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు, వైస్ చైర్మన్‌గా రాధాకృష్ణారెడ్డి, స్టేట్ ఈసీ సభ్యుడిగా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా పెండ్యాల కేశవరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా రాగి శ్రీనివాస్, రాజిరెడ్డి, కాన్నర్తి మనోహర్ రావు, యూత్ కోఆర్డినేటర్‌గా మొగలోజు రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా కరీంనగర్ జిల్లాలో మానవతా సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రక్తదాన కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు రెడ్‌క్రాస్ సేవలు మరింత చేరువయ్యేలా సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. సంస్థ ప్రధాన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సమయంలో ప్రజలకు సేవలు అందించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు సత్యనారాయణ, అస్గర్ అలీ, అజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, జాడ కమలాకర్, రగోతం రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. అలాగే పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ బద్రేశ్, లయన్ శ్రీనివాస్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.



కర్ర పూజ లో పాల్గొన్న భద్రాద్రి సర్పంచ్ పూనెం కృష్ణదొర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 5

భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ, గోల్డ్ స్మిత్ కాలనీ, సీతారామ్ నగర్, డ్రైవర్స్ కాలనీల శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కర్ర పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణదొర మాట్లాడుతూ, కాలనీ వాసులు ఐకమత్యంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే వారధులని పేర్కొన్నారు. భక్తితో పాటు పరస్పర సోదరభావం, ఐక్యతను పెంపొందించుకుంటూ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. కాలనీ ప్రజలంతా కలిసి నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సామాజిక స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు సభ్యురాలు సున్నం భూలక్ష్మి, భూక్యా రంగా, ముగడ హరినాథ్, కుంజా సంతోష్, సాయి కౌశిక్, సిరాజ్, ముగడ ప్రియ, కేతినేని లలిత, రాంబాబు, రమేష్, యశోద, వాణి, రమాదేవి, ఇందుమతి, మాధవి, లత, వర, బండి లక్ష్మి, కోటిపల్లి రాజేష్, ముత్యాలరావు, సోందె రవి, శ్రీనివాసరావు, గోపి, రమేష్, సాయి, నిర్మల, జయ, వీరమణి, స్వరూప, రమణమ్మ, ఉషారాణి, అలివేలు, లీలావతి, సుశీల, నాగమణి, సత్యవేణి, మహేష్, సందీప్, జయ, మహేశ్వరి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

- బిజెపి ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్
- ఎండపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 05:

కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ఎండపల్లి మండల శాఖ, దళిత మోర్చా ఆధ్వర్యంలో రాజారాం పల్లి లోని వివేకానంద చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రాంబాబు యాదవ్ మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ రిజర్వేషనన్లు 18%, ఎస్టీ రిజర్వేషన్లు 12% శాతానికి పెంచుతామని, అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, మండలానికో ఎస్సీ, ఎస్టీ గురకుల పాఠశాల ఎర్పాటు చేస్తామని, ఇంటర్మీడియట్ పూర్తయిన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రూ. 15000, అలాగే డిగ్రీ పాసైన వారికి రూ.25000,పీజీ పూర్తయిన విద్యార్థులకు రూ. ఒక లక్ష రూపాయల నగదు పారితోషికం అందిస్తామని, బహుమతి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా ప్రభుత్వ స్థలం తో పాటు రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీలు ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటిన ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రావు హన్మంతరావు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు దేవి సంతోష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్, జిల్లా మీడియా కన్వీనర్ సందే వేణి సతీశ్ యాదవ్, ధర్మారం మండల శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, నాయకులు బుద్దే బాపు, మంచికట్ల రవి , దాసరి మల్లేశం యాదవ్, మామిడిపల్లి శ్రీనివాస్ ,పొన్నం నరేష్ , మేడిపల్లి రాజశేఖర్, గోపినవేణి గంగాచలం యాదవ్, తిరుమల ప్రమోద్, జెల్ల శ్రీనివాస్ యాదవ్,వెనేంక మహేందర్ ,కట్కూరి వెంకటేష్ , జక్కుల సాగర్ యాదవ్, సబ్బు సంతోష్, ముచర్ల రాజు యాదవ్ లతోపాటు బిజెపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం

నర్సంపేట అక్టోబర్ 5 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశం రానున్న నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లినర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. లినల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు నమోదు చేసుకోవడానికి అర్హత ఉన్న పట్టభద్రులకు అవసరమైన సమాచారాన్ని అందించి, నమోదు ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యేలా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండేం రామానంద్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు పంబి వంశీ నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మొడెం ఎల్లగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ చెన్నరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్ , నెక్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ ,నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ , నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్ , ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎనగందుల రాజు , దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ములుకల మనీష్ , నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ కె షఫీ , ఎన్ ఎస్ యు ఐ ఖానాపూర్ మండల అధ్యక్షులు భుక్య అనిల్ పాల్గొన్నారు..

దివంగత నేత కాక గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు


- నివాళులు అర్పించిన మునిమంద రమేష్ పలువురు కౌన్సిలర్లు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 5



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ఏంసి ఏరియాలోని కాక గడ్డం వెంకటస్వామి విగ్రహానికి మునిమంద రమేష్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తొలి తెలంగాణ ఉద్యమకారుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి ఎలలేని సేవలను అందించిన ఘనత కాక గడ్డం వెంకట స్వామి గారిదని ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు.

జనవరి 22 నుంచి తొలి సెషన్ పరీక్షలు



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీజాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2027 పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షలను జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుండగా, ఆసక్తిగల అభ్యర్థులు యవవమ్ఖఅఅ.త్ఖు.అఅఎ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన బోర్డుల నుంచి 10ం2, ఇంటర్మీడియట్, ఎన్ఐఓఎస్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. దరఖాస్తులో భాగంగా అభ్యర్థులు వెబ్‌సైట్‌లో కోరిన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సైజులో అప్‌లోడ్ చేసి, ఫీజు చెల్లించాలి.

ఇవి. ఎలక్ట్రానిక్ స్కూటీ షోరూం ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట అక్టోబర్ 5 ప్రజాతీర్పు ప్రతినిధి



నేడు నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మల్లంపల్లి రోడ్డులో ప్రొప్రైటర్లు చల్ల నిరంజన్ రెడ్డి, మోకిరెడ్డి మల్లారెడ్డి ఏర్పాటు చేసుకున్న జగదాంబ వీ+1 దీనూవీ ఇవీ వెహికల్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ముత్తినేని వెంకన్న, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, శ్రీరామోజు రోజా రాణి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, సొసైటీ డైరెక్టర్ మామిళ్ళ రాజిరెడ్డి, 4వ వార్డు అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు పాల్గొన్నారు..

కోరుట్లలో ప్రజావాణికి 8 ఫిర్యాదులు

కోరుట్ల, అక్టోబర్ 05 ప్రజాతీర్పు



కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్. జీవాకర్ రెడ్డి డివిజన్ స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 8 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 2, మున్సిపల్ శాఖకు 1, డీఎల్‌పీవోకు 1 ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఫిర్యాదులపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏఈ భూమేశ్వర్ డీపీవో (పీఆర్) కే. ధనలక్ష్మి, వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాత్రికేయుడ్ని ఆప్యాయత తో పలకరింపు

నర్సంపేట: అక్టోబర్ /5 ప్రజా తీర్పు ప్రతినిధి



చెన్నారావుపేట:నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డినీ తన క్యాంపు కార్యాలయంలో ఖాదర్ పేట గ్రామ వాసి అయిన పాత్రికేయుడు కూస సుదర్శన్ సోమవారం ఎమ్మెల్యే ని కలవడంతో వారు ఎంతో ఆప్యాయతతో పలకరించి పాత్రికేయుల వృత్తి పవిత్రమైనది దేశానికి నాలుగో పాదం అంటూ కొనియాడారు... పాత్రికేయ వృత్తి కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ చేదోడు వాదోడుగా తన వంతు పాత్ర పోషించాలని హితబోధనా చేశారు.

బతుకు భారమైంది.. ఆటో చార్జీలు పెంచాల్సిందే!

- ఉచిత బస్సులతో నష్టాలు.. అక్టోబర్ 7న బంద్‌కు ఆటో కార్మికుల పిలుపు

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)అక్టోబర్ 5



తాండూర్ : నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, లూబ్రికెంట్స్, స్పేర్ పార్ట్స్ ధరలు పెరగడంతో ఆటో కార్మికులపై ఆర్థిక భారం పెరిగిందని తాండూర్ మండల ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. దీనికి తోడు ఉచిత బస్సు సౌకర్యం కారణంగా ఆటోలకు గిరాకీ తగ్గి తీవ్రంగా నష్టపోతున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాండూర్ మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ.. ఆరేళ్ల క్రితం డీజిల్ ధర లీటరుకు రూ.54 ఉన్న సమయంలో ఆటో చార్జీలు సవరించామని తెలిపారు. ప్రస్తుతం ఇంధనం, నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరగడంతో ప్రస్తుత చార్జీలతో జీవనం సాగించడం కష్టంగా మారిందన్నారు. పెరిగిన ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కనీస ఆటో చార్జీ రూ.20, బెల్లంపల్లి వరకు రూ.30గా నిర్ణయించినట్లు వెల్లడించారు. కొత్త చార్జీలు అక్టోబర్ 7వ తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. పెరిగిన ధరలు, ఆటో కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేసేందుకు అక్టోబర్ 7న తాండూర్ మండలంలోని ఆటో కార్మికులు బంద్ పాటించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, మంచిర్యాల జిల్లాలోని ఆటో కార్మికులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు, అడ్డా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఖాళీ కడుపుతో పారిశుద్ధ్య పనులు చేయాలా.....?

- మూడు నెలలుగా వేతనాలు లేక పస్తులు ఉంటున్న కార్మికులు
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ,జే రమేష్
- ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల మెరుపు నిరసన



(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 05,

మూడు నెలలుగా వేతనాలు లేక పిల్లలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుంటే ఆకలి మంటల ఖాళీ కడుపులతో కార్మికులు విధులు ఎలా నిర్వహించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ గార్డ్ తదితర తాత్కాలిక ఉద్యోగుల వేతనాలు మూడు నెలలుగా అందని నేపథ్యంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మెరుపు నిరసనకు దిగారు. ఏరియా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి శానిటేషన్ పనుల గుత్తేదారుడు కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా గత సంవత్సర కాలంగా వేధిస్తున్నారని అన్నారు. కనీస వేతనం 18,500 ఇవ్వాల్సి ఉండగా కేవలం 11000 మాత్రమే చెల్లిస్తున్న గుత్తేదారుడు ఆ వేతనం సైతం సకాలంలో ఇవ్వక కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఏజే రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం ఇటువంటి సమస్యలే ఎదురైన నేపథ్యంలో పలుమార్లు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రాజశేఖరరెడ్డి తో పాటు డిసిహెచ్ రవీంద్ర నాయక్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లామని అయినను పరిస్థితి ఏమాత్రం మారటం లేదని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్నటువంటి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రతిరోజు 500 నుండి 800 వరకు ఓపి పేషెంట్లు వస్తున్నారని అంత మంది రోగులకు సేవలందించేందుకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేక పని భారం సైతం అధికంగా పెరుగుతుందని అన్నారు. వైద్యాధికారులు ఈ సమస్యపై స్పందించి నేరుగా కార్మికుల వ్యక్తిగత ఎకౌంట్లో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఏజె రమేష్ డిమాండ్ చేశారు. మరో 10 రోజులలో తెలంగాణ అతిపెద్ద పండుగ దసరా వస్తున్న నేపథ్యంలో కార్మికుల ఆకలి బాధలతో ఆటలాడుకోవడం సరైనది కాదని వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వేలు పక్షంలో నిర్మాధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ తో చర్చలు జరిపిన కార్మిక నేతలు వారం రోజుల్లోపు వేతనాలను చెల్లించి సమస్యను పరిష్కరిస్తామని సూపరిండెంట్ హామీ ఇవ్వడంతో నిరసనను నిర్మించారు. ఈ కార్యక్రమంలో సిఐటి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు శానిటేషన్ యూనియన్ నాయకులు ఎం రమ నరేందర్ నాగరాజు కృష్ణ శోభ తదితరులు పాల్గొన్నారు

భూ సమస్య పరిష్కారం కోరుతూ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు



- మండల స్థాయి ప్రజావాణి ద్వారా పరిష్కారం కావడం లేదని గోడు వెల్లబోసుకున్న దళిత దంపతులు

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)అక్టోబర్ 05:

తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వెల్గటూర్ మండల ప్రజావాణిలో పలుమార్లు అధికారులకు విన్నవించిన స్పందన కరువవడంతో వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన మూగల పూల రాణి–నర్సయ్య దంపతులు సోమవారం జగిత్యాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో తమ భూ సమస్యపై ఫిర్యాదు చేశారు. తమకు సంబంధించిన భూ సమస్య చాలా కాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులకు ప్రజావాణిలో పలుమార్లు విన్నవించిన స్పందన లేదనే ఆవేదనతో జిల్లా స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు స్పందించి సంబంధిత శాఖ మండల స్థాయి అధికారులు సమస్యను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాలతోనైనా తమ భూ సమస్యకు పరిష్కారం లభించెనా..? అని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు.



పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా

(కుమారస్వామి ప్రజా తీర్పు, జగిత్యాల రూరల్) అక్టోబర్ 05

కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా సోమవారం పెగడపెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కడారి తిరుపతి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రజాసేవ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని ఎఎంసీ పాలక మండలి సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.



ఓయూలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సు

కోరుట్లలో 'ఛలో ఉస్మానియా' పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల, అక్టోబర్ 5 ప్రజాతీర్పు

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద నిర్వహించనున్న జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్టుపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం కోరుట్ల పట్టణంలో 'ఛలో ఉస్మానియా' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాలు, మండలాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అనుబంధంగా ఎంఎస్ఎఫ్ అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థుల సమస్యలపై పోరాడిందన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ విద్యార్థులకు విద్యా రంగంలో గణనీయమైన అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మాదిగలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఎంఎస్ఎఫ్ మరింతగా పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిట్యాల లచ్చయ్య, వంక గంగాధర్, బొల్లె పురుషోత్తం, చిట్యాల అశోక్, తెడ్డు గంగారం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రజకులను ఏకతాటిపై తేవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- జిల్లా గౌరవ అధ్యక్షులుగా అంతగిరి కనకయ్య
- టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్,

సిద్దిపేట, అక్టోబర్05 ప్రజా తీర్పు

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో 4వ మహాసభ సిద్దిపేట జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జిల్లాలో ఉన్న మండల కమిటీలతో పాటు జిల్లా కమిటీ నీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ లు తెలిపారు. సోమవారం సిద్దిపేట పట్టణ శ్రీ రామ రజక సహకార సంఘ సభ్యులను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులుగా అంతగిరి కనకయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా చెవిటి పరశురాములు, జిల్లా యూత్ కార్యదర్శిగా మీరుదొడ్డి రాములు ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి లు తెలిపారు..జిల్లాలో ఉన్న రజకులను ఏకతాటిపై తేవడమే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఏకైక లక్ష్యమని, రజకుల ఐక్యత, సంక్షేమం, రజక వృత్తిదార పెన్షన్ల కోసం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ శ్రీ రామ రజక సహకార సంఘం అధ్యక్షుడు నారాయణరావుపేట శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సత్య స్వామి, జిల్లా మీడియా కన్వీనర్ జూపల్లి నర్సింలు, బోనగిరి నరేష్, చెవిటి అశోక్, ఎన్.శ్రీనివాస్, బోనగిరి నర్సింలు, భూంపల్లి మల్లేశం, అంతగిరి నాగార్జున, అంతగిరి పోచయ్య, కోడూరు నరేష్ లు పాల్గొన్నారు..

జగిత్యాలలో పలు రెస్టారెంట్లలో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు రూ.25,000 జరిమానా

కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ అక్టోబర్05



జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బృందం సోమవారం పలు రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులను అధికారులు పరిశీలించారు. తనిఖీలలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, పరిశుభ్రత లోపాలు గుర్తించిన పి ఎం ఆర్, మండి, కింగ్స్ మండి రెస్టారెంట్లపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుని మొత్తం రూ.25,000 వరకు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని రెస్టారెంట్లు, హోటళు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం నిర్వాహకుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయడంతో పాటు, కుళ్లిపోయిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను వినియోగించరాదని హెచ్చరించారు. పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే హోటళ్లు, రెస్టారెంట్లపై మున్సిపల్ శాఖ తరఫున ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, రాము, చందు, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటికి రెప్పలా లయన్స్ క్లబ్.. నిరుపేదలకు చూపుల పండుగ

- శ్రీరాములపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి వెల్లువెత్తిన స్పందన
- 32 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందుల పంపిణీ
- ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరూ దృష్టి కోల్పోకూడదు: లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్
- నిరుపేదలకు అండగా లయన్స్ క్లబ్.. సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ అన్నదానం

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్05



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి గ్రామీణ ప్రాంత నిరుపేదల జీవితాల్లో పేరుకుపోయిన అంధకారాన్ని పారద్రోలి, వారి కళ్లలో కొత్త కాంతులు నింపేందుకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. శ్రీరాములపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా గొల్లపెల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో (భాస్కర్ మాడెకర్, లయన్ చిదుర సురేష్ సహకారం) ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి శ్రీరాములపల్లితో పాటు రాఘవపట్నం, బి.బి.రాజుపల్లి, మల్లన్నపేట గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, ప్రోగ్రామింగ్ చైర్మన్, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ తదితరులు రిబ్బన్ కట్ చేసి ఈ మహత్తర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

సేవతోనే సమాజానికి నిజమైన వికాసం: డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్

ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ.. "నిరుపేదలకు చూపునివ్వడం కంటే మించిన పుణ్యకార్యం మరొకటి ఉండదు. గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిట్లోకి అత్యాధునిక నేత్ర వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయం. గ్రామీణుల్లో చాలామంది ఆర్థిక సమస్యలు, అవగాహనా లోపం వల్ల కంటి జబ్బులను నిర్లక్ష్యం చేస్తూ చివరికి చూపును కోల్పోయే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. అలాంటి వారికి ఈ శిబిరం నూతన వెలుగులు నింపుతూ ఒక పునర్జన్మను ప్రసాదిస్తోంది. మానవతా దృక్పథంతో నిస్వార్థంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్, సర్పంచ్ శోభన్ గౌడ్ బృందం సమాజానికే ఆదర్శప్రాయం. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించే ఇలాంటి సేవా యజ్ఞాలకు వైద్యారోగ్య శాఖ ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది" అని కొనియాడారు.

ఏ ఒక్క పేదవాడూ చీకట్లలో మగ్గకూడదన్నదే మా సంకల్పం: బొమ్మన కుమార్ (లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్)

అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. "ఆర్థిక స్తోమత లేదన్న కారణంతో గ్రామీణ పేదలెవరూ అంధకారంలో మిగిలిపోకూడదన్నదే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం. నిరుపేదల కళ్లలో ఆనందం చూసినప్పుడే మా సేవా ప్రస్థానానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులైన వైద్య బృందం తోడ్పాటుతో అత్యాధునిక శస్త్రచికిత్సలతో పాటు రోగులకు అవసరమైన రవాణా సౌకర్యం, ఖరీదైన మందులు, నాణ్యమైన కళ్లద్దాలు, భోజన వసతిని పూర్తిగా ఉచితంగా సమకూరుస్తున్నాం. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం" అని స్పష్టం చేశారు. పేదల కళ్లలో ఆనందం చూడటమే మా పూర్వజన్మ సుకృతం: సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ కార్యక్రమ నిర్వాహకులు, ప్రోగ్రామింగ్ చైర్మన్, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ మాట్లాడుతూ.. "మా గ్రామంలో ఇంతటి గొప్ప బృహత్కార్యాన్ని విజయవంతంగా నిర్వహించడం నా పూర్వజన్మ సుకృతంగా, ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. పేదరికం కారణంగా వేల రూపాయలు ఖర్చు చేసి కంటి ఆపరేషన్లు చేయించుకోలేని వృద్ధులు, కార్మికులకు చూపును అందించడం దైవకార్యంతో సమానం. చికిత్స కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడమే మా బాధ్యత" అని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చిన రోగులకు, వారి సహాయకులకు సర్పంచ్ శోభన్ గౌడ్ సొంత నిధులతో రుచికరమైన అన్నదాన విందును ఏర్పాటు చేశారు.

32 మందికి ఉచితంగా ఆపరేషన్లు:

ఈ వైద్య శిబిరంలో సుమారు 68 మందికి పైగా వైద్య నిపుణులు ఆధునిక యంత్రాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో కంటి శుక్లాలు, ఇతర తీవ్ర సమస్యలతో బాధపడుతున్న 32 మంది రోగులను శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను ప్రత్యేక బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వారికి అవసరమైన ఆపరేషన్లు, అత్యాధునిక ఐఓఎల్ లెన్సులు, మందులను ఉచితంగా అందజేస్తున్నారు.

పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవితా రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శనిగారపు మల్లేశం, నేరెళ్ల గంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, బోయబోతు గంగాధర్, సీనియర్ పాత్రికేయులు బొల్లె రాజన్న, ఆర్ఐ బాబు రెడ్డి, జీపీఓ రజిత, పాలకవర్గ సభ్యులు వడ్లకొండ బుచ్చయ్య, నల్ల లావణ్య రమేష్, రేవెల్ల సూర్య, బొమ్మన వేణి రాజవ్వ, నేరెళ్ళ జలజ కరుణాకర్ రెడ్డి, గుండ మహేష్, బొడ్డుపల్లి రాజలింగు, ముద్దం వినోద్, లక్ష్మణ్ గౌడ్, గడ్డం తిరుపతి రెడ్డి, లయన్స్ క్లబ్ కోశాధికారి సట్ట సురేష్, చాడ సత్తయ్య, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 05)



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, 80ఫీట్ల రోడ్డు నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయం తదితర నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సోమవారం వివరించగా, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో రద్దీకి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఒక్కో పనికి గడువు విధిస్తూ వాటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని, నిధులు మంజూరు చేస్తున్నారని, పనుల ప్రక్రియపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని వెల్లడించారు ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న పుష్కరాలకు సంబంధించి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక రంగం విస్తరించేలా ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయిస్తుందని పేర్కొన్నారు. సమ్మక్క సారక్క ఆలయానికి భక్తులు నిరంతరం వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందని స్పష్టం చేశారు. అధికారులు అన్ని పనులు నిర్ణీత గడువులోగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని, 80 ఫీట్ల రోడ్డును పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు పూర్తి చేసే అవకాశం రావడం అదృష్టమని, దీనిలో అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాములై పూర్తి చేయాలని సూచించారు. శ్రీ విధుశేఖర భారతి స్వామి, సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ విస్తరణ పనులను చేయాలని ఆదేశించారు.అధికారులందరూ ఈ పనులు తమవిగా భావించి పూర్తిస్థాయిలో నిమగ్నమై వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రతి వారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. వాటిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి అధికారి తన బాధ్యతల కాలంలో ఆలయ నిర్మాణం పనుల్లో భాగస్వామ్యులు కావడం ఎప్పటికీ గుర్తు ఉండిపోతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ ఆర్డీఓ కేఎస్ బీ కుమారి, ఈఈ భీమ్లానాయక్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎం శ్రీనివాస్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వీటీఏడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

కోరుట్ల అక్టోబర్ 05 ప్రజాతీర్పు

కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాకా (గడ్డం వెంకటస్వామి) జయంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు హాజరై కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడు, మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు కాకా వెంకటస్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు.గూడు లేని నిరుపేదల కోసం పోరాడి వారికి గుడిసెలు వేయించిన ఆయనను ప్రజలు ఆప్యాయంగా 'గుడిసెల వెంకటస్వామి'గా పిలుచుకున్నారని తెలిపారు. కార్మికులు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి కాకా అని కొనియాడారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించారని, చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాకా వెంకటస్వామి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.





హుస్నాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మున్సిపల్ ట్రాక్టర్‌ను ఢీకొట్టి యువకుల దుర్మరణం

హుస్నాబాద్ అక్టోబర్ 05 రవీందర్ ప్రజా తీర్పు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమకొండ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సోమవారం సంభవించింది. రోడ్డుపై చెత్తను సేకరిస్తున్న మున్సిపాలిటీ ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం పాలవగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని హనుమకొండ రోడ్డులో చెత్తను సేకరిస్తూ నిలిపి ఉంచిన మున్సిపల్ ట్రాక్టర్‌ను బైక్ పై వస్తున్న ముగ్గురు యువకులు వేగంగా వచ్చి వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాద ఘటన లో నద్దునూరి శ్రీకాంత్, నరసింహల కు తీవ్ర గాయాలై, రోడ్డుపై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్రవాహనంపై ఉన్న మూడో వ్యక్తి నద్దునూరి శ్రీను తీవ్రంగా గాయపడటంతో స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న హుస్నాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హుస్నాబాద్ పోలీసులు తెలిపారు.



ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఐఏఎస్

(ఏనోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 05

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

హుస్నాబాద్ అక్టోబర్ 05 రవీందర్ ప్రజా తీర్పు

న్యాయవాదులపై దాడులకు నిరసనగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట సోమవారం న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. చేర్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో న్యాయవాదులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం మరిన్ని భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సీనియర్ న్యాయవాదులకు గన్‌మెన్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బాకం సంపత్, మాజీ ఏజీపీ కన్నోజు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు కొమ్ముల రమేష్, షార్ఫుద్దీన్, బోయిని సురేష్, కొంకాట శ్రీనివాస్, దీకొండ ప్రవీణ్‌కుమార్, బానోత్ శ్రీనివాస్ నాయక్, శిఖ ప్రదీప్, ఉప్పరపల్లి సంపత్, జెరిపోతుల కిరణ్, అన్నబోయిన శ్రీశైలం, పారనండి ప్రవీణ్, జాగత్పాల్, విశ్వతేజ, రాజ్యలక్ష్మి, సువర్ణప్రియ, విజ్జగిరి అజయ్ పాల్గొన్నారు.



మెదక్ జిల్లాలో భారీ మోసం రైస్ మిల్లులో సరిపడా ధాన్యం లేక రెండు రైస్ మిల్లు సీజ్

(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) అక్టోబర్ 5

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో భారీ మోసం బయటపడింది ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి అప్పగించిన స్టాక్ లేకపోవడంతో పక్క సమాచారంతో సివిల్ సప్లై ఆఫీసర్ దాడి చేసి రెండు రైసుమిళ్లను సీజ్ చేశారు.

రామయంపేట్ మండలం లక్ష్మాపూర్ విలేజ్ లో దుర్గా రైస్ మిల్లు పివీ చేయగా గత టెండర్లలో అప్పగించిన దాన్యం 2022-23 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం లేకపోవడం సుమారు 65 లక్షల ధాన్యం తక్కువనట్లు గుర్తించారు. మెదక్ జిల్లా లో మరొక రైస్ మిల్ ను తనిఖీ చేయగా నర్సాపూర్ మండల్ నారాయణపూర్ గ్రామంలో గల ఏకే ట్రేడర్స్ బిన్నీ రైస్ మిల్లు లో 2024-25 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్లో సంబంధించిన ధాన్యం సుమారు ఒక కోటి 52 లక్షల దాన్యం లేకపోవడంతో రెండు రైస్ మిల్లుల పై సివిల్ సప్లై అధికారులు 6ఏ సెక్షన్ కింద కేసు బుక్ చేసినట్లు సివిల్ సప్లై అధికారులు మెదక్ జిల్లా ఇన్స్పెక్టర్ తాటి నరసింహులు, ఏ ఎస్ ఓ నిస్సార్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు డీఎస్ఓ టీం మెదక్ పాల్గొన్నారు.

కేశవాపూర్ లో భూ భారతి రీ సర్వే ప్రక్రియ

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

హుస్నాబాద్ అక్టోబర్ 05 రవీందర్ ప్రజా తీర్పు



నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో గల కేశవపూర్ గ్రామంలో భూ భారతి రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ కె. హైమావతి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వత పరిష్కారం అందించడం కోసం భూ భారతి రీ సర్వే చేపట్టిందని తెలిపారు. ముందుగా రెవెన్యూ, సర్వే గ్రామ సరిహద్దులు సర్వే చేసాక, ప్రభుత్వ స్థలాలకు గుర్తించి వాటి చుట్టూ హద్దులు పాతాళని ఆదేశించారు. భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రీ సర్వే వేగంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి రూ. 6, 7 లక్షలతో రోవర్స్ అధునాతన యంత్రాలు కొనుగోలు చేస్తున్నట్లు తద్వారా సర్వే వేగంగా పూర్తవుతుందని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ గూర్చి రైతులతో మాట్లాడారు. రీ సర్వే వలన శాశ్వత పరిష్కారం లభిస్తుంది అంటే తప్పనిసరిగా అధికారులకు అన్ని విధాల రైతులు, భూ హక్కుదారులు సహకరిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్, సర్వే అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలను కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఎస్ఏ - 1 పరీక్షలు ఎలా జరుగుతున్నాయని ప్రిన్సిపల్ ను అడగగా 3 పరీక్షలు అయ్యాయని ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరిస్తూ మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం ఏం పెట్టారని విద్యార్థినిలను అడగగా, వంకాయ, ఆలు కూర, సాంబారు పెట్టారని విద్యార్థులు చెప్పారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల హాజరు ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరంగా ఉండి విద్యార్థులకు వడ్డించాలని, భోజనం వసతి చదువు విషయంలో రాజీ పడవద్దని, పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్నా కూడా పరిష్కరిస్తామని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు.

ప్రస్తుత ఏఐ పంథా ఆమోదయోగ్యం కాదు

వివిధ ల్యాబ్‌లలో రాజీనామా చేసిన కృత్రిమ మేధ(ఏఐ) పరిశోధకుల సుదీర్ఘ జాబితాలో ఓపెన్‌ఏఐ భద్రత అధిపతి డేవిడ్ రాబిన్సన్ చేరారు. తన రాజీనామాను ప్రకటిస్తూ పరిశ్రమ మొత్తం మరింత అధునాతన ఏఐ మోడల్స్ కారణంగా ముప్పును ఎదుర్కొంటున్నదని, దీని కారణంగా ఓపెన్‌ఏఐ సంస్కృతి దెబ్బతిందని ఆయన అన్నారు. ఓపెన్‌ఏఐలో అత్యధిక కాలం పనిచేసిన ఉద్యోగులలో రాబిన్సన్ ఒకరు. ప్రతి కీలకమైన ఆవిష్కరణలతోపాటు తాము విడుదల చేసిన భద్రతా నివేదికల రూపకల్పనకు తాను నాయకత్వం వహించానని ది అట్లాంటిక్ పత్రిక కోసం రాసిన ఒక వ్యాసంలో డేవిడ్ రాబిన్సన్ తెలిపారు. ప్రస్తుత ఏఐ పంథా ఆమోదయోగ్యం కాదని భావించి బయటకు వచ్చానని ఆయన తెలిపారు. ఏఐని అభివృద్ధి చేస్తున్న సంస్థలు తగినంత జాగ్రత్త వహించడం లేదని, అయితే దీనిని మరింత లోతుగా పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్దిష్ట నిబంధనలు లేదా కొత్త చట్టాలకు పరిమితం కాకుండా మనం మరింత లోతుగా ఆలోచించాలని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020